# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి అభినందనలు తెలిపిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్


బోయిన్ పల్లి, మార్చి 20.(ప్రజా జ్యోతి): రాష్ట్ర 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రూపకల్పన చేసినందుకు గౌరవ ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అభినందించారు.శుక్రవారం అసెంబ్లీ లోని ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో భట్టి విక్రమార్క ని కలిసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్, ఈ బడ్జెట్‌లో ప్రకటించిన పలు సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని పేరొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP

శనివారం 21, మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10



# రోడ్ల దుస్థితి.. భయంకరం

- రహదారి లేక గ్రామస్తుల తీవ్ర ఇబ్బందులు
- రెండేళ్ల క్రితం వినతి -- ఫలితం శూన్యం
- వెంటనే రోడ్లు వేయాలి కుమ్మరి రాము డిమాండ్
- కాలె యాదయ్య జోక్యం కావాలి -- గ్రామస్తుల విజ్ఞప్తి
- మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ జాకీర్ అహ్మద్ దృష్టికి సమస్య

మొయినాబాద్ : మార్చ్ 20 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి ఆమ్లెట్ విలేజ్ జీవన్ గూడ గ్రామంలో రోడ్ల దుస్థితి అత్యంత భయంకరంగా మారింది. గ్రామంలో ఎక్కడ చూసినా గుంతలు, బురదతో నిండిపోయిన రహదారులు కనిపిస్తూ ప్రజలకు నిత్య కష్టాలను మిగులుస్తున్నాయి. అడుగు వేయాలంటే కూడా జాగ్రత్తగా నడవాల్సిన పరిస్థితి నెలకొనడంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామంలో సరైన రహదారి లేకపోవడంతో ప్రజలు రోజువారీ పనులకు వెళ్లడమే కష్టసాధ్యంగా మారింది. ముఖ్యంగా

# చేవెళ్లలో గొర్రెలు మేకల మండి ప్రారంభం



## - ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
## - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల మార్చి 20(ప్రజా జ్యోతి): చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ యార్డ్‌లో గొర్రెలు, మేకల క్రయ విక్రయ మండిని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పశుపాలకులు,

# ఘనంగా ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు

## - శుభాకాంక్షలు తెలిపిన కంచి మహేందర్



బాలానగర్, మార్చి 20 (ప్రజా జ్యోతి) :మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయన నివాసంలో సాదరంగా నిర్వహించిన వేడుకలు ఆప్యాయతతో నిండాయి. ఈ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు కంచి మహేందర్ పాల్గొని ఈటల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంది. ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ఆయనకు శుభాభినందనలు తెలిపారు.

# నిర్మాణ వ్యర్థాలపై కఠిన చర్యలు..



# హైదరాబాద్‌లోని ఏఆర్‌సీఐలో దీ రేర్ ఎర్త్ పర్మినెంట్ మ్యాగ్నెట్స్ తయారీ కోసం పైలట్ ప్లాంట్ ఏర్పాటు



**( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం పరిధిలోని స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ అయిన హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ పౌడర్ మెటలర్జీ అండ్ న్యూ మెటీరియల్స్(ఏఆర్‌సీఐ)లో చీస-ఖీవ-దీ (నియోడైమియం-ఐరన్-బోరాన్) రేర్ ఎర్త్ పర్మినెంట్ మ్యాగ్నెట్స్ తయారీ కోసం ఒక పైలట్ ప్లాంట్ ఏర్పాటుచేశారు. ఈ పైలట్ ప్లాంట్‌ను భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం కార్యదర్శి ప్రొఫెసర్ అభయ్ కరాండికర్, ఏఆర్‌సీఐ డైరెక్టర్ డాక్టర్ ఆర్. విజయ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం మాజీ కార్యదర్శి, ఏఆర్‌సీఐ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ అశుతోష్ శర్మ, మిధాని, మాజీ సీఎండీ, టెక్నికల్ రివ్యూ కమిటీ మెంబర్ డాక్టర్ ఎస్.కె. ఝా, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్(ఏఎన్‌ఆర్‌ఎఫ్) సీఈఓ డాక్టర్ శివకుమార్ కళ్యాణరామన్‌తో పాటు వివిధ పరిశ్రమలు, జాతీయ సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. ఏఆర్‌సీఐలో ఏర్పాటుచేసిన ఈ ప్లాంట్ స్ట్రిప్-కాస్ట్ అల్లాయ్ నుంచి ఫినిష్డ్ సింటర్డ్ మాగ్నెట్స్ వరకు పూర్తి స్థాయి తయారీ విధానాన్ని అవలంబిస్తుంది. దృఢమైన, స్వయం సమృద్ధి కలిగిన తయారీ వ్యవస్థ అభివృద్ధికి వీలు కల్పిస్తుంది. అరుదైన ఖనిజాల రంగంలో స్వయం సమృద్ధిని సాధించడానికి, ప్రపంచ అరుదైన ఖనిజాల వాల్యూ చైన్‌లో భారతదేశ స్థానాన్ని బలోపేతం చేయడానికి ఈ పైలట్ ప్లాంట్ ఒక ముఖ్యమైన అడుగు. ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన వ్యవస్థలు, ఎలక్ట్రానిక్స్, అధునాతన తయారీ సాంకేతికతలలో చీస-ఖీవ-దీ అయస్కాంతాలు అత్యవసరమైన భాగాలు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అభయ్ కరాండికర్ మాట్లాడుతూ.. ప్రపంచ సరఫరా గొలుసులో తలెత్తే లోపాలు, స్వచ్ఛ ఇంధనం, అధునాతన తయారీ రంగాలలో భారతదేశంలో పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా అరుదైన ఖనిజాలలో వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని నిర్మించడంలో ఈ ప్లాంట్ ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు. వికసిత్ భారత్-2047 దిశగా పయనిస్తున్న వేళ, వనరుల పరిమితులను అధిగమించడం, కీలక సాంకేతికతలలో స్వదేశీ సామర్థ్యాలను బలోపేతం చేయడం మన అభివృద్ధి వ్యూహంలో ప్రధానమని ఆయన అన్నారు. ఇలాంటి సదుపాయాల ఏర్పాటు ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించడమే కాకుండా, ఆటుపోట్లకు తట్టుకునే సామర్థ్యాన్ని, పోటీతత్వాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. సంస్థాగత విధానాలు, మిషన్-ఆధారిత కార్యక్రమాల ద్వారా పరిశోధనలను భారీ ఆవిష్కరణలుగా మార్చడానికి ఒక అనుకూలమైన వ్యవస్థను నిర్మిస్తున్నామని అన్నారు. సరికొత్త సాంకేతికతలలో భారతదేశాన్ని ప్రపంచ అగ్రగామిగా నిలబెట్టడంలో భాగస్వాములు కావాలని పరిశ్రమలు, అంకుర సంస్థలు, విద్యాసంస్థలను ప్రొఫెసర్ అభయ్ కరాండికర్ ఆహ్వానించారు. ప్రస్తుతం రేర్ ఎర్త్ మాగ్నెట్ సరఫరా గొలుసులు ప్రపంచవ్యాప్తంగా కేవలం కొన్ని చోట్ల మాత్రమే కేంద్రీకృతమై ఉన్నాయని, ఇది అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇబ్బందికరంగా మారిందని గుర్తు చేశారు. ఖనిజాల నుంచి అయస్కాంతాల తయారీ వరకు వాల్యూ చైన్ అంతటా స్వదేశీ సామర్థ్యాలను స్థాపించడం వల్ల సరఫరా భద్రత, పోటీతత్వం, సాంకేతిక నాయకత్వం పెరుగుతాయని, ఖర్చు తగ్గుతుందని అన్నారు. సాంకేతికత ధ్రువీకరణ, సులభతర ప్రక్రియ, పరిశ్రమల సహకారం, ప్రదర్శన, స్వదేశీ ఆవిష్కరణలను వాణిజ్య తయారీ స్థాయికి తీసుకెళ్లడం, డీప్-టెక్ స్టార్టప్‌లు, ప్రైవేట్ రంగ భాగస్వామ్యానికి మద్దతు ఇవ్వడానికి ఈ పైలట్-స్కేల్ ప్లాంట్ ఒక కీలక వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఏఆర్‌సీఐ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ అశుతోష్ శర్మ మాట్లాడుతూ.. పరిశోధన స్థాయి నుంచి తయారీ స్థాయికి మారడమే ఈ పైలట్ ప్లాంట్‌ను నిజంగా విశిష్టమైనదిగా చేస్తుందని అన్నారు. దీనిలోని సరళత నిరంతర ఆవిష్కరణలకు, ప్రక్రియ ఆప్టిమైజేషన్‌కు, ఉత్పత్తి అభివృద్ధికి వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు. ఏఎన్‌ఆర్‌ఎఫ్ సీఈఓ డాక్టర్ శివకుమార్ కళ్యాణరామన్ మాట్లాడుతూ.. భారతదేశపు ఈవీ వ్యవస్థతో సహా కీలక సాంకేతికతలను వేగవంతం చేయడానికి 'మిషన్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఇన్ హై-ఇంపాక్ట్ ఏరియాస్'(ఎంఏహెచ్ఏ) చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. అనువర్తిత పరిశోధనలలో చురుకుగా పాల్గొనవలసిందిగా ప్రైవేట్ రంగాన్ని ఆహ్వానించారు. ఏఆర్‌సీఐ డైరెక్టర్ డాక్టర్ ఆర్. విజయ్ మాట్లాడుతూ.. అరుదైన ఖనిజాల వెలికితీత నుంచి అయస్కాంత తయారీ వరకు ఏఆర్‌సీఐ పూర్తిస్థాయి 'మినరల్-టు-మార్కెట్' వ్యవస్థను అభివృద్ధి చేస్తోందని, ఇది పరిశ్రమలతో అనుసంధానాన్ని బలోపేతం చేస్తుందని తెలిపారు. కాగా, ఈ పైలట్ ప్లాంట్ పరిశ్రమల భాగస్వామ్యాన్ని ప్రేరేపిస్తుందని, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని, స్వదేశీ అరుదైన ఖనిజ అయస్కాంతాల సాంకేతికతల వాణిజ్యీకరణకు మద్దతు ఇస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఇది భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వ్యవస్థ, అధునాతన మెటీరియల్స్ తయారీ వృద్ధికి కూడా దోహదపడుతుంది. ఆత్మనిర్భర్ భారత్‌ను సాధించడానికి, వికసిత్ భారత్ 2047 సంకల్పాన్ని సాకారం చేసుకోవడానికి ఇది ఒక కీలక అడుగు.

# దొరసాని వస్త్ర ప్రపంచం ఘనంగా ప్రారంభోత్సవం

**-అందెల శ్రీరాములు**



**ఎల్బీ నగర్,( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** దొరసాని వస్త్రాలయం సరూర్ నగర్ లోని గాయత్రి నగర్ లో ఘనంగా ప్రారంభించినారు ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై వారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు, అనంతరం వస్త్రాలయం నిర్వాహకురాలు అందెల శిరీష మాట్లాడుతూ వస్త్రాలయం ప్రత్యేకతలు, కంచి, బనారస్, పుప్పాడా, ఫాన్సీ, వివాహ వేడుకలకు, సరసమయిన ధరలకు, లభించును, అని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ పరిసర ప్రాంత ప్రజలు సందర్శించి ఈ వస్త్రాలను, స్వీకరించ గలరని ఈ సందర్భంగా తెలియజేశారు ,ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి కొనుగోలుపై డిస్కౌంట్, అందిస్తున్నామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో, బంధువులు, స్నేహితులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు అని తెలియజేశారు

# ఉప్పల్ మీడియా క్లబ్ కమిటీ కీ ఘనంగా సత్కారం

**- టిడిపి సీనియర్ నాయకుడు,**

**చిలుకా నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు పబ్బతి శేఖర్ రెడ్డి**

**- ప్రజా సేవలకు పూర్తి మద్దతు**

**- మీడియా ఐక్యత సమాజానికి బలమైన వేదిక**



**ఉప్పల్ మార్చి 20 ప్రజా జ్యోతి** ఉప్పల్ ప్రాంతంలో మీడియా ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్న ఉప్పల్ మీడియా క్లబ్ (ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా) నూతన కమిటీని టిడిపి సీనియర్ నాయకుడు, చిలుకా నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు పబ్బతి శేఖర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. కమిటీ సభ్యులను ఆహ్వానించి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీనియర్ జర్నలిస్టు వద్దేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఒకే వేదికపైకి రావడం అభినంద నీయ పరిణామమన్నారు. మీడియా ఐక్యత సమాజానికి నిజమైన, సమగ్ర సమాచారం అందించడంలో కీలకమని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులు వృత్తి నైతిక విలువలను కాపాడుతూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు తన పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తెలుగు యువత యువ నాయకుడు బజారు హేమంత్ గౌడ్, డా. రాంబాబు, శివ, విష్ణు గౌడ్, మహేష్, మీడియా ప్రతినిధులు, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# చేవెళ్లలో గొర్రెలు--మేకల మండి ప్రారంభం

## - ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
## - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల మార్చి 20(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ యార్డ్‌లో గొర్రెలు, మేకల క్రయ విక్రయ మండిని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పశుపాలకులు, వ్యాపారులు ఒకే చోట సౌకర్యవంతంగా కొనుగోలు, అమ్మకాలు నిర్వహించుకునే విధంగా ఈ మండి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రైతులు, వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. మండి ఏర్పాటుతో పశుసంవర్ధక రంగానికి ఊతం లభించడంతో పాటు స్థానికంగా మార్కెట్ సదుపాయాలు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, కౌన్సిలర్ బండారి శైలజా ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, కృష్ణ నాయక్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు లొంక శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు రామచంద్రయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, తిప్పని రామ్ రెడ్డి, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, శంకర్, జంగీర్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, బండారి వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నరేందర్, మల్లేష్, జనార్ధన్, మార్కెట్ కమిటీ కార్యదర్శి మహేందర్, సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మైసమ్మ ఎల్లమ్మ దేవాలయం ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో తుంగతుర్తి

**ఉప్పల్ మార్చి 20 ప్రజా జ్యోతి** మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ఆహ్వానం మేరకు గుబ్బిరి గట్టు మైసమ్మ ఎల్లమ్మ దేవాలయం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న తుంగతుర్తి రవి మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ఆహ్వానం మేరకు మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధిలోని ప్రతాపసింగారంలో నిర్వహించిన శ్రీశ్రీ గుబ్బిరి గట్టు మైసమ్మ ఎల్లమ్మ దేవాలయం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో ప్రభాకర్ గౌడ్, నాగరాజు, శరత్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నిర్మాణ వ్యర్థాలపై కఠిన చర్యలు..

## - 15 రోజుల ప్రత్యేక ప్రణాళికతో శుభ్రత కార్యక్రమానికి శ్రీకారం..

**కాప్రా, మార్చి 20 (ప్రజాజ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా కుషాయిగూడ కూరగాయల మార్కెట్‌ను సందర్శించి పారిశుద్ధ్య పర్యవేక్షణ తనిఖీలు నిర్వహించారు. అనంతరం శివసాయి నగర్ రోడ్డులోని డీ మార్ట్ సమీపంలో నిర్మాణంలో ఉన్న బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించారు. అలాగే కాప్రా డివిజన్ కందిగూడా చౌరస్తాలో నిర్మాణంలో ఉన్న ఫుట్‌బాల్ గ్రౌండ్ పనులను కూడా పర్యవేక్షించారు.

**- నిర్మాణ వ్యర్థాల తొలగింపుకు ప్రత్యేక చర్యలు..**

కాప్రా సర్కిల్ పరిధిలో రోడ్డు పక్కన నిబంధనలకు విరుద్ధంగా పడవేసిన నిర్మాణ వ్యర్థాలను (కన్స్ట్రక్షన్ అండ్ డెమోలిషన్ వేస్ట్) తొలగించేందుకు 15 రోజుల ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా శుక్రవారం మొదటి రోజు వంపుగూడ డివిజన్‌లో వంపుగూడ నుంచి జవహర్ నగర్ వెళ్లే రహదారికి ఇరువైపులా ఉన్న వ్యర్థాలను జేసీబీలు, టిప్పర్ల సహాయంతో తొలగించే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**- అధికారుల సమక్షంలో కార్యక్రమం ప్రారంభం..**

ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, డీఈ (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్)




రవి, సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, రాంకీ సర్కిల్ ఇంచార్జ్ నవీన్ కుమార్ రెడ్డి, రాంకీ సూపర్వైజర్ శృతి పాల్గొన్నారు.

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..**

ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ రాధిక గుప్తా మాట్లాడుతూ, ఇంటి నిర్మాణ యజమానులు తమ నిర్మాణ వ్యర్థాలను రోడ్ల పక్కన పడవేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి వారిపై పెనాల్టీలు విధించడంతో పాటు వాహనాలను సీజ్ చేయబడతాయని తెలిపారు.

# చిలుకనగర్ డివిజన్ లోని పలు కాలనీలకు నూతన రోడ్లు



**ఉప్పల్ మార్చి 20 ప్రజా జ్యోతి** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చిలుకనగర్ డివిజన్ లో పలు కాలనీలకు నూతన రోడ్లు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తున్నట్లు చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ పేర్కొన్నారు డివిజన్ పరిధిలోని పలు కాలనీలను సందర్శించి అంతర్గత రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని కొన్ని రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని గుర్తించి, నూతన రోడ్లు నిర్మించేందుకు గాను మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరేశ్వరి నల్లవెల్లి మహేందర్ ఎర్రం యాదగిరి అమర్ పల్నాటి డేవిడ్ సత్యం చోటు రాజు ఉదయ్, లక్కీ, సోనా, సందీప్ పలువురు పాల్గొనడం జరిగింది.

# కిందికుంట పార్క్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

## తాజా మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస రావుకు సన్మానం



**కూకట్ పల్లి, మార్చి 20 (ప్రజా జ్యోతి) :** తెలుగు నూతన సంవత్సరం 'శ్రీ పరాభవ' నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్‌లో కిందికుంట పార్క్‌లో తెలుగు భాషా ఉగాది వేడుకలను అత్యంత వైభవంగా కార్పొరేటర్ నార్నే శ్రీనివాస రావు సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, పంచాంగ శ్రవణం స్థానిక ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. హైదర్ నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస రావు కి ఈ కార్యక్రమంలో ఘన సన్మానం జరిగింది. డివిజన్ అభివృద్ధికి ఆయన చేసిన విశేష కృషిని, ప్రజలకు అందించిన సేవలను గుర్తించి, స్థానిక నివాసితులు, నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. తన పదవీ కాలంలో హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పన, పార్కుల అభివృద్ధి, పారిశుధ్య పనులపై నార్నే శ్రీనివాస రావు ప్రత్యేక శ్రద్ధ చూపించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల ప్రతినిధులు, తెలుగు భాషా అభిమానులు, పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు, ప్రజలు పాల్గొని ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా



**బోయిన్ పల్లి, మార్చి 20.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయినిపల్లి డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రముఖ నేత, పార్లమెంట్ సభ్యులు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ ఉద్యమ నేత ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈటెల రాజేందర్ పాత్ర అపారమని కొనియాడారు. బహుజన ముద్దు బిడ్డగా, తెలంగాణ రాష్ట్ర దిశా నిర్దేశకుడిగా ఆయన ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. వారి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకుని మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, రమేష్, హర్జిత్ సింగ్, రవికుమార్, వరుణ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టా భూముల్ని రైతుల పేర నమోదు చేయాలి

## నిరాహార దీక్షలో గిరిజన రైతుల డిమాండ్

## నాల్గోరోజు కొనసాగిన నిరాహార దీక్ష

## రైతులకు మద్దతిచ్చిన ప్రజా ప్రతినిధులు, నాయకులు



**యాచారం, మార్చి 20 (ప్రజాజ్యోతి):** మర్లకుంటతండాలో గిరిజన రైతులు ఫ్యూచర్ సిటీ గ్రీన్ ఫీల్డ్ రోడ్డు కోసం భూములు ఇవ్వమని చేపట్టిన నిరాహార దీక్ష శుక్రవారం నాలుగవ రోజు కొనసాగింది. గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు భూములు ఇచ్చేది లేదని గిరిజన రైతులు నిరవధికంగా చేపడుతున్న నిరాహార దీక్షకు ప్రజా ప్రతినిధులు, నాయకులు మద్దతు ఇచ్చి తమ సంఘీభావాన్ని తెలిపారు. దీక్ష చేపడుతున్న గిరిజన రైతులు మాట్లాడుతూ.. పోతుబండతండా, మర్లకుంటతండా, మంగలిగడ్డతండా మూడు తండాల్లో దాదాపు 300 ఎకరాల భూములు అక్రమంగా టీజీఐఐసీ పేరున నమోదు చేశారని భూములన్ని తిరిగి వెంటనే రైతుల పేరున ఆన్లైన్లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గ్రీన్ ఫీల్డ్ రోడ్డు కోసం 32 ఎకరాల భూములిస్తేనే మిగతా 300 ఎకరాల భూములు ఆన్లైన్లో నమోదు చేస్తామని అధికారులు కరాఖండిగా చెబుతున్నారని చెప్పారు. పట్టా భూములు ఆన్లైన్లో నమోదు చేయాలని ఇదివరకు కలెక్టర్ ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లామని రోడ్డు కోసం భూములు ఇస్తేనే భూముల్ని ఆన్లైన్లో నమోదు చేస్తామని మళ్లీ అదే తీరుగా వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడ్డారు. ఫ్యూచర్ సిటీతో పరిసర ప్రాంతాల భూములకు విలువ పెరుగుతుందని అధికారులు మభ్యపెడుతున్నారని చెప్పారు. సాగుకు యోగ్యంగా ఉన్న భూములు లాక్కుంటే రైతుల జీవనోపాధి ఏం కావాలో ఆలోచించాలని డిమాండ్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు ఇచ్చేది లేదని బలవంత భూ సేకరణ చెయ్యొద్దని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందుకు కాంగ్రెస్ నాయకులు రైతులకు అండగా ఉంటామని ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించాలని లేని క్రమంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు.

# రంజాన్ తోఫాలను ఇంటింటికీ పంపిణీ

## - రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

**ఉప్పల్ మార్చి 20 ప్రజా జ్యోతి** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పార్టీ నాయకులు మరియు మస్జిద్ కమిటీ సభ్యులతో కలిసి ముస్లిం సోదర సోదరీమణుల ఇంటింటికి వెళ్లి రంజాన్ తోఫాలను డివిజన్లోని ముస్లిం సోదరీ సోదరీమణులకు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ డివిజన్లోని ముస్లిం సోదరీ సోదరీమణులకు ఇంటింటికి వెళ్లి రంజాన్ తోఫాలను పంపిణీ చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపామని అన్నారు డివిజన్లోని పేద ముస్లిం అక్కా చెల్లెళ్లకు మస్జిద్ దగ్గర లైన్లలో నిలబెట్టి రంజాన్తోఫాలను ఇచ్చే సంస్కృతి నుంచి ఇంటికి వెళ్లి రంజాన్ తోఫాలు ఇవ్వడం చాలా సంతోషంగా అనిపిస్తుందని మా ముస్లిం అక్కాచెల్లెళ్లు కూడా రంజాన్ తోఫాను ఇంటి దగ్గర అందుకోవడం చాలా సంతోషంగా ఉందని వారి సంతోషాన్ని వ్యక్తపరిచారని ప్రతి సంవత్సరం ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తామని డివిజన్లోని ప్రజలు వారి సతీమణి బన్నాల గీత ముదిరాజ్ ని కార్పొరేటర్ గా గెలిపించినందుకు నా బాధ్యతగా ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి ఒక్క లబ్దినీ వారికి ఇంటికి



చేర్చే బాధ్యత నాది అని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, శ్యామ్,బాలు,జిల్లా ప్రవీణ్ ,చిన్న,మస్జిద్ కమిటీ నాయకులు ఎం ఫారుక్, ఎండి అక్రమ్, ఆజాద్,బాబా బాయ్, ఎం రఫీక్ మొదలగువారి పాల్గొన్నారు

# ఈటలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మొద్దు లచ్చిరెడ్డి

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఈటల రాజేందర్ ను కలిసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ రాష్ట్ర చేనేత మోర్చా కన్వీనర్ రఘురాం నేత, ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు క్రాంతి గౌడ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీధర్ రావు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కాంతారావు, సీనియర్ నాయకులు శంకరయ్య గౌడ్, రవిశంకర్, సుధీర్, వెంకట్ రెడ్డి, చిన్న యాదవ్, ప్రభాకర్ యాదవ్, శంకరన్న, మధుసూదన్ రెడ్డి, కిషోర్ కుమార్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, భార్గవ్ తేజ, ఎస్సీ మోర్చా కార్యదర్శి దుర్గాప్రసాద్, నాయకులు యాచన్ రెడ్డి, ఠాగూర్ మరియు తదితరులు ఉన్నారు.



# గ్రామాల్లోనే సేవలు అందాలి

**- జీపీఓలను గ్రామాల్లోకి పంపాలని**
**14వ వార్డ్ కౌన్సిలర్ కర్రోల శ్రీధర్ డిమాండ్**



**మొయినాబాద్ :మార్చ్ 20 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు గ్రామ పాలన ఆఫీసర్లను గ్రామాల్లోనే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని 14వ వార్డ్ కౌన్సిలర్ కర్రోల శ్రీధర్ కోరారు. ఈ మేరకు ఆయన మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.గ్రామ పాలన ఆఫీసర్లు ప్రస్తుతం రెవెన్యూ కార్యాలయాలకే పరిమితమై పనులు నిర్వహిస్తున్నారని, దీనివల్ల గ్రామాల్లో నివసించే సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రీధర్ తెలిపారు. ముఖ్యంగా భూ సమస్యలు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాల కోసం చిన్నచిన్న పనులకైనా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు సులభంగా సేవలు అందాలంటే గ్రామ పాలన ఆఫీసర్లు వారానికి కనీసం మూడు రోజులు గ్రామాల్లో ఉండి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని, వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాల్లో అధికారులు అందుబాటులో ఉంటే ప్రజల సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయని అభిప్రాయపడ్డారు. ఈ విషయంపై స్పందించిన తహసీల్దార్ గౌతమ్ కుమార్, ప్రస్తుతం పరీక్షల నేపథ్యంలో కొంత ఆలస్యం జరుగుతున్నప్పటికీ, పదవ తరగతి పరీక్షలు పూర్తయ్యాక గ్రామ పాలన ఆఫీసర్లను గ్రామాలకు పంపే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిమ్మగల చంద్రశేఖర్, ఎర్రోళ్ల రామచందర్, ఎలుగని లోకేష్‌గౌడ్, ఇతర వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎంటి నగర్ పెద్ద చెరువు వద్ద ఉప్పల్ ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం




**ఉప్పల్ మార్చి 20 ప్రజా జ్యోతి** హెచ్‌ఎంటి నగర్ పెద్ద చెరువును ఖాళీ చేసి పనులు ప్రారంభం పట్ల నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ బారాస నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ హెచ్‌ఎంటి నగర్ చెరువు కట్టపై ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఉప్పల్ నల్లచెరువు వద్ద జరుగుతున్న పనులలో రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఉందని అందువల్లనే ఎక్కువ నీళ్లు వదల లేకపోయామని తొందరలోనే రిటైనింగ్ వాల్ పూర్తి కాగానే చెరువులో నుండి నీళ్లు పెద్ద మొత్తంలో ఖాళీ అయ్యేలా గేట్లు తెరుస్తామని అధికారులు మాజీ కార్పొరేటర్ కు తెలియజేశారు. ఇచ్చిన మాట ప్రకారం పనులు ప్రారంభించినందుకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేయడమైనది. తొందర్లోనే పటేల్ కుంట చెరువు కూడా సుందరీకరణ పనులు చేపడతామని మాజీ కార్పొరేటర్ తెలియజేశారు అప్పటివరకు పటేల్ కుంట చెరువులోని గుర్రం యొక్క తొలగించే పనులు తక్షణమే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బారసా నాయకులు సాయిజెన్ శేఖర్ మేడల మల్లికార్జున గౌడ్ విట్టల్ యాదవ్ కట్ట బుచ్చన్న గౌడ్ మారయ్య మక్తల శేఖర్ గౌడ్ సంఘం యాదగిరి చంద్రశేఖర్ సుగుణాకర్ రావు జయరాజ్ వాసు ఈశ్వర్ నరసింహ రాజేష్ గౌడ్ వెంకటరెడ్డి వీరాంజనేయులు రోహిత్ జహీర్ కిరణ్ స్వామి ఫారూఖ్ ముదసిర్ విష్ణు తదితరులు పాల్గొన్నారు

# ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తా

**- జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**



**కూకట్ పల్లి, మార్చి 20 (ప్రజా జ్యోతి) :** ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తూ తన వంతు సహకారాలు అందిస్తానని కూకట్ పల్లి జనసేన పార్టీ అధ్యక్షులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ వివేకానంద నగర్, గాయత్రీ నగర్ లో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గ నాగదేవత సహిత పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ పులిగోల్ల శ్రీనివాస్ యాదవ్, ప్రెసిడెంట్ కాయితి యాదవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కల్వల ఏడుకొండలు, జనసేన నాయకులు పవన్ నాయుడు ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్‌పల్లి ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ విచ్చేసి అమ్మవారి దర్శనానంతరం ఆలయ నిర్మాణంలో భాగంగా ఆలయ ప్రాంగణం లోని ఫ్లోరింగ్ కీ అవసరమైన గ్రానైట్ ఇస్తానాని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ వారు ప్రేమ కుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసమే నా బలం దేవాలయ అభివృద్ధి నా బాధ్యత అని మమ్మారెడ్డి ప్రేమ కుమార్ స్పష్టం చేశారు. భక్తుల సహకారంతో ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆత్మూరి మోహన్, పాదం సూర్య, జయమ్మ శ్రీను, గణేశుల నాగేశ్వరరావు, జెల్లా రవి, సూర్యనారాయణ, లలిత, మాత గ్రూప్ సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం సందర్భంగా ఘనంగా ఇఫ్తార్ విందు ముస్లిం సోదరులతో ఐక్యత సందేశం

**మొయినాబాద్ :మార్చ్ 20 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్ గ్రామంలో రంజాన్ మాసం సందర్భంగా 14వ వార్డ్ కౌన్సిలర్ కర్రోల శ్రీధర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఉపవాసం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ విందులో గ్రామ ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కౌన్సిలర్ శ్రీధర్, ఇఫ్తార్ విందు సమానత్వానికి ప్రతీక అని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త అన్ని కులాలు, మతాల వారిని ఒకే చోట చేర్చి సమానత్వాన్ని చాటిచెప్పారని గుర్తు చేశారు. మత భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలని, సమాజంలో సౌహార్దత పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం లావణ్య అంజిరెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు ఎండి షఫీ, ఎలగని ఎట్టయ్య గౌడ్, అశోక్ గౌడ్, ఎండి ఇస్మయేల్, ఎండి మహబూబ్, సద్దాం, కర్రోల నర్సింగ్ రావు, ధనరాజ్, కన్నా, రామచందర్ తదితరులు పాల్గొన్నారు. ఇఫ్తార్ విందులో గ్రామంలోని పెద్దలు, యువకులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమం గ్రామంలో సౌభ్రాతృత్వ వాతావరణాన్ని మరింత బలోపేతం చేసింది,



# పశువులకు గాలి కుంటు టీకాలు తప్పనిసరి

**- అల్లవాడ, కౌకుంట్లలో ప్రత్యేక శిబిరాలు**
**- ప్రతి ఆరు నెలలకు టీకాలు తప్పనిసరి**
**- పశు వైద్యులు దేవేందర్ రెడ్డి శిరీష**



**చేవెళ్ల మార్చి 20(ప్రజా జ్యోతి):** పశువుల ఆరోగ్య సంరక్షణ దష్ట్యా పశు పోషకులు గాలి కుంటు టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశు వైద్యాధికారులు డాక్టర్ దేవేందర్ రెడ్డి డాక్టర్ శిరీష అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల పరిధిలోని అల్లవాడ, కౌకుంట్ల గ్రామాల్లో పశువులకు గాలి కుంటు (ఎఫ్‌ఎండీ) వ్యాధి నివారణ టీకాలు వేశారు. వ్యాధి నియంత్రణలో భాగంగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి పశు వులకు టీకాలు అందించారు. ఈ సందర్భంగా ఆలూర్, పల్గుట్ట పశు వైద్యాధికారులు డాక్టర్ దేవేందర్ రెడ్డి, డాక్టర్ శిరీష మాట్లాడుతూ.. పశువులను ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడేందుకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. టీకాలు వేయడమే కాకుండా రైతులకు వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో పశుసంవర్ధక సేవలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ముర్తుజగూడ గ్రామంలో 27 సీసీ కెమెరాలు ఏర్పాటు

**- ఒక్క సీసీ కెమెరా 100 పోలీసులతో సమానం: ఎమ్మెల్యే కాలె యాదయ్య**
**- కౌన్సిలర్ అవురం విక్రమ్ రెడ్డి సహకారంతో భద్రతా చర్యలు బలోపేతం**





**మొయినాబాద్ : మార్చ్ 20 (ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మున్సిపాలిటీలోని ముర్తుజగూడ వార్డులో భద్రతను మరింత పటిష్టం చేయడానికి 27 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామంలో ప్రధాన కూడళ్లు, వీధులు మరియు ముఖ్య ప్రదేశాల్లో ఈ కెమెరాలను అమర్చడం ద్వారా నేరాల నియంత్రణకు తోడ్పడనుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ...ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం" అని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల గ్రామంలో శాంతి భద్రతలు మెరుగుపడటంతో పాటు ప్రజల్లో భద్రతా భావన పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ముర్తుజగూడ 12వ వార్డ్ కౌన్సిలర్ అవురం విక్రమ్ రెడ్డి సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. కౌన్సిలర్ విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ....గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి ఆధునిక సదుపాయాలు అత్యంత అవసరమని స్థానిక ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను గుర్తించడం, నేరస్థులను త్వరగా పట్టుకోవడం సులభమవుతుందని విక్రమ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్, మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ జాకీర్ అహ్మద్, పెద్దమంగళారం 16వ వార్డ్ కౌన్సిలర్ జంగం గీత వనజాక్షి, 24వ వార్డ్ కౌన్సిలర్ షేక్ వజీద్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కౌకుంట్లలో మహిళా భవన్ నిర్మాణానికి భూమిపూజ

**-రూ.10 లక్షల వ్యయంతో నిర్మాణం**



**చేవెళ్ల మార్చి 20(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో మహిళాభవన్ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ.10 లక్షల వ్యయంతో ఈ భవనం నిర్మించనున్నారు. సర్పంచ్ బార్లపల్లి మల్లారెడ్డి, పంచాయతీ పాలకవర్గం సభ్యులు, కార్యదర్శి దేవేందర్ గౌడ్ భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలకు ఈ భవనం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రభాకర్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఉపయోగపడాలి

**మాజీ ఉప సర్పంచ్ పగడాల శ్రీశైలం**

**అర్హులకు ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ కు వినతి**

**అర్హులపట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి**



**యాచారం, మార్చి 20 (ప్రజాజ్యోతి):** అర్హులైన పేద వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంలో అధికారులు పారదర్శకత వహించాలని తక్కల్లపల్లి మాజీ ఉపసర్పంచ్ పగడాల శ్రీశైలం చెప్పారు. తక్కల్లపల్లిలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ శ్రీశైలం కలెక్టర్ కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి సిద్ధంగా ఉన్న అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో అర్హత కలిగి ఉన్నప్పటికీ వారికి ఇండ్లు మంజూరు కాలేదని, ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం నిజంగా పేదలకు ఉపయోగపడాలని చెప్పారు. ఇల్లు కట్టుకోవడానికి సిద్ధంగా ఉన్న వారిని అనుమతించి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇండ్లు నిర్మించుకోవడానికి ఎదురుచూస్తున్నారని చెప్పారు. అర్హత కలిగిన వారిపై అధికారులు దృష్టి సారించాలని కోరారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



**బోయిన్‌పల్లి, మార్చి 20 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ శుక్రవారం పికెట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 62 కుటుంబాలకు వైద్య సహాయం కోసం ఈ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ, పేద ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిపుణులైన వైద్యుల ద్వారా నాణ్యమైన చికిత్స అందుబాటులో ఉందని, అవసరం లేకుండా కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థిక భారం మోసుకోవద్దని ప్రజలకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# చిన్నమంగళారం గ్రామంలో ఇఫ్తార్ విందు

**- ఐక్యతకు నిదర్శనం సోదరభావానికి ప్రతీక**

**మొయినాబాద్ :మార్చ్ 20 ( ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మండలంలోని చిన్నమంగళారం గ్రామంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఇఫ్తార్ విందు ఆత్మీయత, సోదరభావంతో ఘనంగా జరిగింది. మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షుడు గన్నేపాగ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో ఐక్యతా భావాన్ని మరింత బలోపేతం చేసింది. ఈ విందులో ముస్లిం సోదరులతో పాటు గ్రామ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇఫ్తార్ సమయంలో ఒకరికి ఒకరు పండ్లు పంచుకుంటూ పరస్పర ప్రేమ, గౌరవాన్ని చాటుకున్నారు. ఈ మధుర క్షణాలు అక్కడున్న వారందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గన్నేపాగ నర్సింగ్ రావు మాట్లాడుతూ, రంజాన్ మాసం ఉపవాసాలకు మాత్రమే కాకుండా సహనం, దాతృత్వం, మనుషుల మధ్య ప్రేమను పెంపొందించే పవిత్ర సమయం అని తెలిపారు. మతాలు వేర్వేరు అయినప్పటికీ మనసులు ఒక్కటే అన్న సందేశాన్ని ఈ ఇఫ్తార్ విందు ద్వారా చాటి చెప్పామని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా, సోదరభావంతో కలిసి జీవిస్తేనే శాంతి, అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.



ఇలాంటి కార్యక్రమాలు మనుషుల మధ్య దూరాలను తొలగించి హృదయాలను దగ్గర చేసే వేదికలుగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని పాల్గొన్న గ్రామస్తులు అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి ఐక్యతా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి అభినందనలు తెలిపిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



**బోయిన్ పల్లి, మార్చి 20.(ప్రజా జ్యోతి):** రాష్ట్ర 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రూపకల్పన చేసినందుకు గౌరవ ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అభినందించారు. శుక్రవారం అసెంబ్లీలోని ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో భట్టి విక్రమార్క ని కలిసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్, ఈ బడ్జెట్‌లో ప్రకటించిన పలు సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేయూత పథకం ద్వారా అర్హులైన 2 లక్షల మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేయడం, రాబోయే విద్యా సంవత్సరం నుంచి ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రవేశపెట్టడం, అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం వంటి నిర్ణయాలు విద్యారంగానికి బలాన్నిస్తాయని అన్నారు. అదేవిధంగా ఉద్యోగస్తులు వారి కుటుంబ సభ్యులు కలిపి సుమారు 23 లక్షల 51 వేల మందికి ప్రయోజనం చేకూరే నగదు రహిత ఆరోగ్య భద్రత పథకం ప్రవేశపెట్టడం ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనమని కొనియాడారు. ప్రజా సంక్షేమం ప్రధాన లక్ష్యంగా రూపొందించిన ఈ బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యార్థుల అవసరాలను తీర్చే స్థాయిలో బడ్జెట్ లేదు

**పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలి**

**జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న పరిశోధనలు పట్టించుకోవడం లేదు**

**జేఏసీ రాష్ట్ర చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఉద్యకారులు ఎరవెల్లి జగన్**



**కూకట్ పల్లి, మార్చి 20 (ప్రజా జ్యోతి) :**తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026--27 బడ్జెట్‌లో విద్యారంగానికి ప్రాధాన్యం ఇచ్చినప్పటికీ, విద్యార్థుల అవసరాలను పూర్తిగా తీర్చే స్థాయిలో లేదని బడ్జెట్ పైన తెలంగాణ రాష్ట్ర ఉద్యకారుడు, జేఎన్టీయూహెచ్ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్ అన్నారు. ప్రభుత్వం విద్య, ఆరోగ్య రంగాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు ముందుగానే ప్రకటించింది కానీ విద్యార్థుల కోసం స్కిల్ డెవలప్‌మెంట్, కొత్త కోర్సులు, టెక్నాలజీ ఆధారిత బోధన ( ఏఐ ట్యూటర్లు వంటి) ప్రవేశపెట్టే దిశగా చర్యలు కనిపిస్తున్నాయి. అయితే, గత బడ్జెట్లలో విద్యకు కేటాయించిన నిధులు మొత్తం బడ్జెట్‌లో కేవలం 7--9% మధ్య మాత్రమేఉండటం గమనార్హం. కనీసం 18% వరకు పెంచాలని అన్నారు. ఇక విద్యార్థులకు సంబంధించిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అంశాల్లో ఆలస్యం ఇంకా పెద్ద సమస్యగానే ఉందని వాపోయారు.

మొత్తం మీద, ఈ బడ్జెట్ విద్యార్థులకు కొన్ని అవకాశాలు కల్పించినప్పటికీ, దీర్ఘకాలిక అభివృద్ధి కోసం మరింత బలమైన పెట్టుబడులు అవసరమని తెలియజేసారు. ఆలోకేషన్ సరిపోదు ---ఇదే పెద్ద సమస్య. తెలంగాణ ఎడ్యుకేషన్‌కు ది 7--9% మాత్రమే ఇస్తోంది. ఇతర రాష్ట్రాలు 15--20% ఇస్తున్నాయి. బీహార్ ది 21%, తెలంగాణ ది 9% ప్రాధాన్యం" అంటున్నారు కానీ డబ్బు మాత్రం తక్కువ. అదేవిదంగా స్కీమ్స్ ఉన్నాయి కానీ ఎగ్జిక్యూషన్ బలహీనంగా ఉంది. స్కాలర్‌షిప్‌లు ఆలస్యం,ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్, బడ్జెట్‌లో అనౌన్స్ ? గ్రౌండ్లో డిలే, అదేవిదంగా కొత్త ఐడియాస్ ఉన్నాయి. కానీ కోర్ ప్రాబ్లమ్స్, అన్ టచుడ్, ఆల్ ట్యూటర్స్ ,టీచర్ షార్టేజ్ ఉంది. కాలేజీల్లో ఫాకల్టీ లేదు. అదేవిదంగా యూనివర్సిటీలలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది, ఖాళీలు ప్రొపెసర్ల భర్తీకి శూన్యం, పరిశోధనల ఊసే లేదు. ఉస్మానియా యూనివర్సిటీ వెయ్యి కోట్లు స్వాగత్తిస్తాం కానీ జేఎన్టీయూహెచ్ అనుబంధ కళాశాల సంగతి ఏంటి, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏకైక టెక్నాలజీ యూనివర్సిటీ యూనివర్సిటీ ఆఫిలేటెడ్ ప్రయివేట్ కాలేజీలు రాష్ట్ర మొత్తం ఉన్నాయి, లక్షలో విద్యార్థులు ఉన్నారు. జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కి మీరు కేటాయించిన బడ్జెట్ ఎంత అని ప్రశ్నించారు. రియంబర్స్ మెంట్ పెండింగ్ లో ఉండటం వల్ల ఎస్సి, ఎస్టీ, బీసీ, వెనుకబడిన ఓబీసీ విద్యార్థులు విద్యకు దూరం ఆయె అవకాశం ఉందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బేషరుతుగా ఈ బడ్జెట్ లోనే యూనివర్సిటీల సంక్షేమం, సమస్యలపై ఎక్కువ నిధులు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఎరవెల్లి జగన్ ను కోరారు.

# బడ్జెట్ లో జర్నలిస్టులకు మొండి చెయ్యి

## -జర్నలిస్టుల పట్ల వివక్ష తగదు
## -టీడబ్ల్యూజేఎఫ్ నేత మామిడి సోమయ్య

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి కేటాయింపులు చేయకుండా మొండి చేయి చూపిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయింపులు చేసిన ప్రభుత్వం జర్నలిస్టులకు సంబంధించి ఎటువంటి ప్రస్తావన చేయకపోవడం, నిధులు కేటాయించకపోవడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. గత రెండేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులను విస్మరించిందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ను పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటిదాకా చిన్న మధ్యతర పత్రికలకు ఇచ్చిన అడ్వర్టైజ్మెంట్ల బిల్లులు కూడా చెల్లించకపోవడం విచారకరమని అదే విధంగా మీడియా అకాడమీకి బడ్జెట్లో ఏమి చెప్పలేదని ఆయన తెలిపారు. బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలను ఎలా అమలు చేస్తారని, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, సంక్షేమ కార్యక్రమాల అంశాలేమీ చెప్పలేదని అన్నారు. ప్రభుత్వం వచ్చిన తరువాత జర్నలిస్టులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని అన్నారు. చనిపోయిన జర్నలిస్టులకు ఇచ్చే ఆర్థిక సహాయం పెంచాలని ఇళ్ల స్థలాలు కేటాయించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని గత రెండేళ్లుగా తాము ప్రభుత్వాన్ని పదేపదే కోరుతున్నప్పటికీ ప్రభుత్వం తమ డిమాండ్లను పెడచెవిన పెడుతూ జర్నలిస్టులను నిర్లక్ష్యం చేస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఈ బడ్జెట్ పై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ



కార్యక్రమాలను సమాజం దృష్టికి తీసుకుపోతున్న మీడియా పట్ల పాలకులు పూర్తి నిర్లక్ష్యం వహించడం సహించరానిదని, తక్షణమే జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల నిరసన తెలియజేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# ఘనంగా ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు

## - శుభాకాంక్షలు తెలిపిన కంచి మహేందర్



**బాలానగర్, మార్చి 20 (ప్రజా జ్యోతి) :** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయన నివాసంలో సాదరంగా నిర్వహించిన వేడుకలు ఆప్యాయతతో నిండాయి. ఈ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు కంచి మహేందర్ పాల్గొని ఈటల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంది. ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ఆయనకు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెపల్లి రాజేశ్వర్ రావు కూడా పాల్గొని ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో బాలేష్, అశోక్, శివ, రాధ్య శ్యామ్, వినేత్, డా. కంచి ప్రశాంత్, గోపాల్, సంతు తదితరులు హాజరై ఈటల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలను మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఐక్యతను ప్రతిబింబిస్తూ స్నేహసమ్మేళనంగా నిలిచింది.

# కలెక్టరేట్ పాదయాత్రను జయప్రదం చేయాలి

## సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు చందు నాయక్
## మండల కమిటీ సభ్యులు తావు నాయక్
## మంతన్ గౌరెల్లి లో ఉపాధి హామీ కూలీలకు పిలుపు

**యాచారం, మార్చి 20 (ప్రజాజ్యోతి):** సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 23న నిర్వహించ తలపెట్టిన కలెక్టరేట్ పాదయాత్రను కూలీలంతా జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు చందు నాయక్, మండల కమిటీ సభ్యులు మాజీ ఎంపీటీసీ తావు నాయక్ చెప్పారు. మంతన్ గౌరెల్లి లో శుక్రవారం ఉపాధి హామీ కూలీలు నిర్వహిస్తున్న పనుల్ని. సందర్శించి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఏడు వారాలుగా కూలీలకు చేసిన పనికి అనుగుణంగా కూలి డబ్బులు రావడం లేదని తమ దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. మండుతున్న భానుడి తాపాన్ని తట్టుకోలేక కూలీలంతా పనిచేస్తున్నా చేసిన పనికి డబ్బులు రాకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని చెప్పారు. కూలీలకు కల్పించాల్సిన కనీస సౌకర్యాలు పని ప్రదేశంలో ఎక్కడ కనిపించడం లేదన్నారు.



మంచినీటి సౌకర్యం, టెంటు, మెడికల్ కిట్ల అందుబాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 23న ఇబ్రహీంపట్నం నుండి కలెక్టరేట్ వరకు జరిగే పాదయాత్రలో కూలీలంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ కీలక నిర్ణయాలు

## సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్

**కూకట్ పల్లి, మార్చి 20 (ప్రజా జ్యోతి) :** ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టడం, డిప్లమా, ఐటీఐ విద్యార్థులకు ప్రతినెల రూ. 2000 స్కాలర్షిప్ ప్రకటించడం వంటి నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ. 26,674 కోట్లు కేటాయించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రముఖ విద్యాసంస్థ అయిన ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి రూ. 1000 కోట్లు కేటాయించడం, విద్యా మౌలిక వసతుల మెరుగుదలకు దోహదం చేస్తుందని తెలిపారు. యువత అభివృద్ధి కోసం 'రాజీవ్ యువ వికాసం' పథకానికి రూ. 6000 కోట్లు కేటాయించడం యువతకు ఉపాధి అవకాశాలను పెంచే దిశగా కీలక అడుగని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు, యువత సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం అని, ఇలాంటి ప్రజా హిత నిర్ణయాలు కొనసాగించాలని ఆయన కోరారు.



# మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది: జంపన ప్రతాప్





**బోయిన్‌పల్లి, మార్చి 20.(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తెలిపారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులతో న్యూ బోయినపల్లి ముస్లీమ్ బోర్డు ఆధ్వర్యంలో పెన్షన్ లైన్‌లోని నూర్ మజిద్ సమీపంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ గణేష్, బేగంపేట్ ఏసీపీ గోపాల కృష్ణ మూర్తి తో కలిసి జంపన ప్రతాప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కానుకలతో పాటు విందు కోసం ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి సీఐ తిరుపతిరాజు, షకీబ్ హుస్సేన్, ఇమ్రాన్, అజాం, చోటు, మౌలా తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్ గేట్ మెయిన్ రోడ్‌లో భూమి పూజ నిర్వహణ ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్‌పల్లి, మార్చి 20.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి అస్మత్‌పేట్ 264వ డివిజన్ పరిధిలోని దుబాయ్ గేట్ మెయిన్ రోడ్‌లో భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొని భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాంత అభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం నర్సింగ్ రావు, బుర్రి యాదగిరి, లోకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఈటెల కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కళ్లెం

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 20 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ఉద్యమ నేత, పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న హయత్ నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన ఈటెల రాజేందర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి ఎల్బీనగర్ ఇన్చార్జి సామ రంగారెడ్డి, హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగని శ్రీనివాస్,వారంధ మహేష్, జంగారెడ్డి, ఎర్ర శ్రీకాంత్, అరుణ్, బీజేవైఎం యువ నాయకుడు ఎర్ర ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



## సీఐ వెంకట సుబ్బారావు కి తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, మార్చి 20 (ప్రజా జ్యోతి) :** తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి కూకట్ పల్లి సీఐ వెంకట సుబ్బారావు ని మర్యాదపూర్వకంగా కలిసి షాలవా తో సన్మానం చేసి మిఠాయిలు తినిపించి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎస్సైలు రామకృష్ణ, చంద్రశేఖర్, దీక్షిత, శ్రీను బాబు, క్రైమ్ ఎస్ఐ రవీందర్ రెడ్డి ని కలిసి సన్మానం చేసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జనంపల్లి పురంధర్ రెడ్డి మాట్లాడుతూ కూకట్ పల్లి పోలీసు అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కంటికి రెప్పలా కాపాడుతూ, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తునా ్నరని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి ప్రసాద్ పురుషోత్తం, సూర్యన రాయణ, నాని, శ్రీధర్ రావు, తదితరులు పాల్గొని పోలీస్ అధికారులకు అభినందనలు తెలిపారు. ముఖ్యంగా వివేకానంద నగర్ డివిజన్ ప్రజలకు, కాలనీవాసులకు, నాయకులకు, అధికారులకు, ముఖ్యంగా పత్రిక సోదరులకు, ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు నూతన సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా

### -మెడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో భారీ సంబరాలు



**అల్వాల్ మార్చ్ 20 (ప్రజా జ్యోతి)** మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మెడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చింతల మాణిక్య రెడ్డి ఆధ్వర్యంలో ఆయన నివాసంలో పెద్ద ఎత్తున వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో నాయకులు సూర్య, శ్రీనివాస్ వర్మ, సాయి, మోహన్ తదితరులు పాల్గొని ఈటల రాజేందర్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. భారీగా తరలి వచ్చిన అభిమానులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సుమారు 5,000 మందికి పైగా అనుచరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈటల రాజేందర్ గారి నాయకత్వం రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని కొనియాడారు.

## మైనింగ్ పనులకు అడ్డంకులు

### -వాహనాల నిలిపివేత, సిబ్బందికి బెదిరింపులు

### -ఇద్దరిపై కేసు నమోదు

**చేవెళ్ల మార్చి 20 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని హస్తేపూర్ గ్రామంలో మైనింగ్ కార్యకలాపాలకు ఆటంకం కలిగించిన ఘటన చోటుచేసుకుంది. సర్వే నంబర్ 57లో ఎస్ఆర్ మినరల్స్ సంస్థ చట్టబద్ధ అనుమతులతో మైనింగ్ పనులు నిర్వహిస్తోంది. సంస్థ మేనేజర్ కే. సురేష్ ఫిర్యాదు మేరకు.. దోరేపల్లి రాజు గౌడ్, జి. నరేందర్ గౌడ్ అనుమతి లేకుండా లీజ్ ప్రాంతంలోకి ప్రవేశించి ఖనిజ రవాణా వాహనాలను నిలిపివేసి రాకపోకలను అడ్డుకున్నట్లు తెలిపారు. అలాగే అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందిని బెదిరించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనతో మైనింగ్ పనులకు అంతరాయం కలగడంతో పాటు సంస్థకు ఆర్థిక నష్టాలు వాటిల్లుతున్నాయని తెలిపారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# రోడ్ల దుస్థితి భయంకరం

## -జీవన్ గూడలో ప్రమాదకర పరిస్థితి

- -రహదారి లేక గ్రామస్తుల తీవ్ర ఇబ్బందులు
- -రెండేళ్ల క్రితం వినతి -- ఫలితం శూన్యం
- -వెంటనే రోడ్లు వేయాలి కుమ్మరి రాము డిమాండ్
- -కాలె యాదయ్య జోక్యం కావాలి -- గ్రామస్తుల విజ్ఞప్తి
- -మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ జాకీర్ అహ్మద్ దృష్టికి సమస్య







**మొయినాబాద్ : మార్చ్ 20 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి ఆమ్లెట్ విలేజ్ జీవన్ గూడ గ్రామంలో రోడ్ల దుస్థితి అత్యంత భయంకరంగా మారింది. గ్రామంలో ఎక్కడ చూసినా గుంతలు, బురదతో నిండిపోయిన రహదారులు కనిపిస్తూ ప్రజలకు నిత్య కష్టాలను మిగులుస్తున్నాయి. అడుగు వేయాలంటే కూడా జాగ్రత్తగా నడవాల్సిన పరిస్థితి నెలకొనడంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో సరైన రహదారి లేకపోవడంతో ప్రజలు రోజువారీ పనులకు వెళ్లడమే కష్టసాధ్యంగా మారింది. ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్లు పూర్తిగా చెదిరిపోయి బురదమయంగా మారడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారుతోంది. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడంలో ఇబ్బందులు పడుతుండగా, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు చేరుకోవడంలో ఆలస్యం అవుతోంది. ఈ సమస్యపై గ్రామస్తులు రెండు సంవత్సరాల క్రితమే సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అధికారుల నిర్లక్ష్యంపై గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కుమ్మరి రాము మాట్లాడుతూ, గ్రామస్తుల ఇబ్బందులను వెంటనే పరిష్కరించేందుకు రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యను ఇక ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని కోరారు. అలాగే కాలె యాదయ్య జోక్యం చేసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ జాకీర్ అహ్మద్ స్పందించి జీవన్ గూడ గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

## రహదారి పనులను ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



**బోయిన్ పల్లి, మార్చి 20.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గం మోండా డివిజన్‌లో రూ.48 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిమెంట్ రహదారి పనులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ శుక్రవారం ప్రారంభించారు. డివిజన్ పరిధిలోని సికింద్రాబాద్ క్లాక్ టవర్ ప్రాంతంలో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ నుండి ఆయుష్ కార్యాలయం వరకు నిర్మించనున్న సిమెంట్ రహదారి పనులకు ఎమ్మెల్యే అధికారులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి భూమి పూజ చేసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం"లో భాగంగా ప్రతి డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, అవసరమైన చోట అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మోండా డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం మరియు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ధాకు నాయక్, డిప్యూటీ ఇంజనీర్ దీపిక, అసిస్టెంట్ ఇంజనీర్ వరుణ్ దేవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, సంతోష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, వైష్ణవి యాదవ్, టెంపుల్ కమిటీ చైర్మన్‌లు అరవింద్ యాదవ్, గౌరీ శంకర్, వెంకట్రాజు, శేఖర్ ముదిరాజ్, నందికంటి రవి, బాబూరావు, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు



## ఈనెల 29న చౌదర్పల్లికి రానున్న మంద కృష్ణ మాదిగ

### ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీకాంత్

### అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ

**యాచారం, మార్చి 20 (ప్రజాజ్యోతి):** చౌదర్పల్లి లో ఈనెల 29న మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవం జరగనున్నట్లు నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సిద్దాపురం శ్రీకాంత్ తెలిపారు. మహోత్సవానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, ఐఏఎస్ రిటైర్డ్ జాతీయ ఛైర్మెన్ డాక్టర్ జేబి రాజు రానున్నట్లు చెప్పారు. మహోత్సవంలో మేధావులు అంబేద్కర్ వాదులు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# మచ్చ బొల్లారం స్మశానవాటికలో చెత్త డంపింగ్‌పై సీఎం దృష్టికి సమస్య

## - ప్రత్యామ్నాయ స్థలం గుర్తించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్ మార్చ్ 20 (ప్రజా జ్యోతి)** మచ్చ బొల్లారం హిందూ స్మశానవాటికలో జరుగుతున్న చెత్త డంపింగ్‌కు వ్యతిరేకంగా స్థానిక ప్రజలు చేస్తున్న నిరసనను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  గారి దృష్టికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే, చెత్త డంపింగ్ యార్డ్‌ను స్మశానవాటిక నుండి తరలించేందుకు జిల్లా యంత్రాంగం, మున్సిపల్ అధికారులను పలుమార్లు కోరినప్పటికీ ఫలితం లేకపోయిందని వివరించారు. అంతేకాకుండా, హైకోర్టు మరియు జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశాలు ఉన్నప్పటికీ సమస్యకు ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం దొరకలేదని పేర్కొన్నారు. దీంతో స్వయంగా ముందడుగు వేసిన ఎమ్మెల్యే, జేఏసీ నాయకులు మరియు స్థానికులతో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించి, డైరీ ఫార్మ్ రోడ్ వద్ద మిలిటరీకి చెందిన ఖాళీ స్థలాన్ని ప్రత్యామ్నాయంగా గుర్తించినట్లు తెలిపారు. ఆ స్థలాన్ని కేంద్ర ప్రభుత్వంతో బదలాయింపు చేసుకొని, ప్రస్తుతం స్మశానవాటికలో జరుగుతున్న చెత్త డంపింగ్‌ను పూర్తిగా నిలిపివేసి, సుమారు 50 కాలనీల ప్రజలను రక్షించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు వెల్లడించారు. మచ్చ బొల్లారం ప్రజలను ఈ సమస్య నుండి విముక్తి కల్పించేందుకు అన్ని స్థాయిల్లో తన వంతు కృషి కొనసాగిస్తానని



ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మచ్చ బొల్లారం జేఏసీ నాయకులు, వివిధ కాలనీల ప్రతినిధులు ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# అనుమతులేని ఫామ్‌హౌస్‌లు..

# చట్టాలపై యజమాని సవాల్!

- కుమ్మెరలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు
- రెండుసార్లు నోటీసులు.. స్పందన లేదు
- పంచాయతీ ఆదాయానికి గండి.. చర్యలు ఎప్పుడో?






**చేవెళ్ల మార్చి 20(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని కుమ్మెర గ్రామంలో అనుమతుల్లేకుండా ఫామ్‌హౌస్‌ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. 111 జీవో లో ఏలాంటి నిర్మాణాలు చేపట్టొద్దని ఉన్న అక్రమ ఫామ్హౌస్ నిర్మాణాలు చేపడుతూనే ఉన్నారు. గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 199లో జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. హైదరాబాద్‌కు చెందిన ఎండి జాహిద్ షరీఫ్ అనుమతులు లేకుండానే ఫామ్‌హౌస్ నిర్మాణాన్ని చేపడుతున్నప్పటికీ, అధికారుల హెచ్చరికలను పట్టించుకోకుండా పనులు కొనసాగిస్తున్నట్లు సమాచారం. గ్రామపంచాయతీ సెక్రటరీ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఇప్పటికే రెండుసార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ యజమాని నుంచి ఎలాంటి స్పందన రాలేదని తెలిపారు. అయినప్పటికీ నిర్మాణ పనులు యథేచ్ఛగా కొనసాగుతుండడం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం వల్ల గ్రామపంచాయతీకి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోందని ప్రజలు పేర్కొంటున్నారు. వ్యవసాయ భూముల్లో ఫామ్‌హౌస్‌లు నిర్మించడం వల్ల భూముల స్వరూపం మారిపోతుందని, భవిష్యత్తులో మరిన్ని అక్రమాలు పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కఠిన చర్యలు తప్పవు**

**- కుమ్మెర గ్రామ పంచాయతీ కార్యదర్శి కరుణాకర్**



కార్యదర్శి పంచాయతీ కార్యదర్శి కరుణాకర్‌ను వివరణ కోరగా.. అక్రమ ఫామ్‌హౌస్ నిర్మాణం జరుగుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ఇప్పటివరకు రెండుసార్లు నోటీసులు పంపామని తెలిపారు. యజమాని నుంచి ఎలాంటి జవాబు రాకపోవడంతో పంచాయతీరాజ్ చట్టం ప్రకారం మరోసారి నోటీసు జారీ చేసి, స్పందించని పక్షంలో డిమాలిషన్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# చౌడాపూర్ లో వాలీబాల్ టోర్నమెంట్

## - క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి

## - చౌడాపూర్ గ్రామ ఉపసర్పంచ్ బ్యాగరి రాజు

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చ్ 20** : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో ఉగాది సంబరాలలో భాగంగా యువజన సంఘాల,రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో యువకులు వాలీబాల్ టోర్నమెంట్ ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు,క్రీడాకారులు మాట్లాడుతూ... క్రీడలు శారీరక దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమానికి క్రీడాకారులకు బహుమతుల దాతలుగా బ్యాగరీ రాజు,చేవ్వ యాదయ్య,మొగిలిగిద్ద దాసు,చాకలి యాదయ్య,పరిగి ఆంజనేయులు,చేవ్వ రమేష్,కావలి గోపాల్,కర్ణాకర్,ప్రభాకర్,శ్రీను,ప్రభు తదితరులు ముందుకు రావడం జరిగింది.




# 70 ఏళ్ల నారాయణ కనిపించకుండా పోవడంతో కుటుంబంలో ఆందోళన



**అల్వాల్ మార్చ్ 20 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం, అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మచ్చ బొల్లారం ప్రాంతానికి చెందిన 70 ఏళ్ల వృద్ధుడు కె. నారాయణ అదృశ్యమైన ఘటన ఆందోళన కలిగిస్తోంది. పోలీసుల కథనం ప్రకారం, ఈ నెల 4న ఉదయం సుమారు 10 గంటల సమయంలో ఇంట్లో చిన్నపాటి వాగ్వాదం అనంతరం నారాయణ ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు అన్ని ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆయన ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వివరాలు ఇలా...నారాయణ (70) ఎత్తు సుమారు 6 అడుగులు, సాధారణ శరీరాకృతి, నలుపు వర్ణం కలిగి ఉన్నారు. ఆయన మచ్చ బొల్లారం, సిద్ధి వినాయక నగర్ (ఏకలవ్య నగర్)లో నివాసం ఉంటున్నారు. ఈ వృద్ధుడి ఆచూకీ తెలిసిన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరుతున్నారు. సంప్రదించవలసిన నంబర్లు:
9866756347, 9490617215, 040-27852818, 040-27852923

## శంకర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టంగుటూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డిని ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామస్తులు



**శంకర్ పల్లి మార్చి 20 (ప్రజా జ్యోతి)**శంకర్పల్లి మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రెసిడెంట్గా మహిపాల్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ అనిల్ ను నూతనంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం హరిత కృష్ణారెడ్డి ఉప సర్పంచ్ అనంతయ్య వార్డ్ నెంబర్లు రెడ్డి రంగారెడ్డి జంగయ్య మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి మల్లేష్ రమేష్ తప్ప ఇందిరమ్మ కమిటీ ప్రెసిడెంట్ రాజిరెడ్డి ఎంపిటిసి మాజీ యాదిరెడ్డి మాణిక్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్ పోలీసులకు ఆరోగ్య పరీక్ష శిబిరం డాక్టర్ నవీన్ రెడ్డి బృందం




**శేరిలింగంపల్లి,మార్చ్ 20 (ప్రజాజ్యోతి):** మాధాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఏ ఐ ఎన్ యు ఏషియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షా శిబిరం నిర్వహించబడింది. డా. నవీన్ రెడ్డి వారి బృందం ఈ మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. శిబిరంలో నిర్వహించిన పరీక్షలు... రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు,షుగర్ పరీక్ష, రక్తపోటు పరీక్ష,క్రియాటిన్ పరీక్ష అదనంగా, ఆరోగ్య సంరక్షణ మరియు వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కిడ్నీ ఆరోగ్యానికి సంబంధించిన క్రియాటినిన్,సీరమ్ స్థాయిల ప్రాముఖ్యతను వివరించారు. సిబ్బందికి తగినంత నీరు తరచుగా తాగాలని, ఉప్పు వినియోగాన్ని తగ్గించాలని,రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవాలని సూచించారు. అలాగే నియమితంగా వ్యాయామం చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం సరైన ఆహార నియంత్రణ పాటించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు.

# కొడంగల్‌లో ఆశ కార్యకర్తలు సీఎం నివాసం ముట్టడికి పిలుపునిచ్చిన



**యాలల్ మార్చ్ 20 ప్రజా జ్యోతి** కొడంగల్‌లో ఆశ కార్యకర్తలు సీఎం నివాసం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు ముందస్తు బందోబస్తు చర్యలు చేపట్టారు. లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో ఈ సందర్భంగా డిఎస్పీ నర్సింగ్ యాదవ్ ఆధ్వర్యంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. తాండూర్ రూరల్ సీఐ,ఎస్సై విటల్ లక్ష్మీనారాయణ పూర్ చౌరస్తా ప్రాంతంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ర్యాలీలు,ఆందోళనలు శాంతియుతంగా సాగేందుకు పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# ఇస్మాయిల్పూర్ గ్రామసభలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ రూప్లానామ్య నాయక్



**బషీరాబాద్ మార్చి20 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంఇస్మాల్పూర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం సర్పంచ్ రూప్లా నామ్య నాయక్ ఆధ్వర్యంలో “వికసిత భారత్ -- రోజ్గార్ మరియు ఆజీవికా హామీ మిషన్ (గ్రామీణ)” విబి -జి రామ్ -జికు సంబంధించిన ఆడిట్ కార్యక్రమంనిర్వహించ బడింది. ఈ ఆడిట్‌లో పథకం అమలు, పనుల పురోగతి, ఖర్చుల వివరాలు మరియు లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలపై సమగ్రంగా సమీక్ష చేయబడింది. సంబంధిత అధికారులు, సిబ్బంది మరియు గ్రామ ప్రజల సమక్షంలో ఈ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సర్పంచ్ రూప్లనామ్య నాయక్ ఉపాధి పథకం సక్రమ అమలు కోసం అవసరమైన సూచనలు అందించారు. ప్రతి ఒక్కరు జాబ్ కార్డు తీసుకొని ఉపాధి పనులు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సంజీవ్ కుమార్, ఉపాధి హామీ సిబ్బంది టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపసర్పంచ్ బలరాం నాయక్, వార్డ్ మెంబర్స్, ఉపాధి హామీ సిబ్బంది గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ మండలంలో జోరుగా ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ పనులు





**బషీరాబాద్ మార్చి 20 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) పనులు జోరుగా కొనసాగుతున్నాయి. మండలంలోని పలు గ్రామాలు తండాలలో సిసి రోడ్, సైడ్ డ్రెన్స్, కాంపౌండ్ వాల్ గోడలు, ద్వాక్రా భవనాలు నిర్మాణ పనులు చేపడుతున్నారు. కాసింపూర్ రెడ్డి ఘనపూర్ ఇస్మాయిల్ పూర్ జలాల్పూర్ ఎక్మాయి కొర్విచెడ్ బషీరాబాద్ తదితర గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ముఖ్యంగా మైల్వార్ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సుమారు ఐదున్నర లక్షల రూపాయలు పనులు ప్రారంభమయ్యాయి. మైల్వార్ గ్రామ అభివృద్ధికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ద్వారా నిధులు తీసుకోవచ్చి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పాఠశాల కాంపౌండ్ వాల్ కు నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుచ్చిరెడ్డి అన్నారు.

# నేడు మూడవ రోజుగా శ్రీ రేణుక ఎల్లమ్మ వీధి నాటకం

- శ్రీ రేణుక ఎల్లమ్మ, జమదగ్నిముని కి నాగవెల్లి కార్తీకరాజులతో భంగం
- భాస్కర్ పంతులు ఆధ్వర్యంలో వీధి నాటక ప్రదర్శన






**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చ్ 20 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ వీధి నాటకంలో భాగంగా రెండో రోజు రాత్రి భాస్కర్ పంతులు ఆధ్వర్యంలో పోతు రాజులతో మైసమ్మ, పోచమ్మ ఇది అమ్మలకు డబ్బులతో అమ్మవార్లకు ఘనంగా బోనాలు ప్రదర్శించారు. కార్త వీర్యార్జునులు రాకతో పెంటల శేఖర్ శ్రీ రేణుక ఎల్లమ్మ పాత్ర ధరించగా పెంటల వెంకటయ్య జమదగ్ని పాత్రలో భాగంగా శ్రీ రేణుక ఎల్లమ్మ,జమదగ్ని మహర్షుల వివాహ వృత్తాంతం హిందూ పురాణాల్లో ఎంతో విశిష్టమైనది. ఆమె జన్మవృత్తాంతం మరియు వివాహానికి జన్మ వృత్తాంతం రేణుక మహారాజు కొన్ని కథనాల ప్రకారం ప్రసేనజిత్తు శాంతి,సంతాన ప్రాప్తి కోసం చేసిన పుత్రకామేష్టి యాగం నుండి రేణుక జన్మించింది. అగ్ని నుండి ఉద్భవించినందున ఆమెను అగ్నిజ అని,గర్భం నుండి పుట్టనందున అయోనిజ అని పిలుస్తారు. వివాహ ప్రతిపాదన రేణుక వివాహ వయస్సుకు వచ్చినప్పుడు,అగస్త్య మహర్షి ఆమె తండ్రికి ఆమెను జమదగ్ని మహర్షితో వివాహం చేయమని సలహా ఇచ్చారు. జమదగ్ని మహర్షి కోపిష్టిగా ప్రసిద్ధి చెందినవారు. ఒక రాజకుమారి ఆశ్రమ జీవితంలోని కష్టాలను తట్టుకోలేదని భావించి ఆయన మొదట వివాహానికి నిరాకరించారు. అయితే,రేణుక కొన్నాళ్ల పాటు ఆశ్రమంలో ఉండి,కఠినమైన ఆశ్రమ నియమాలను పాటించి తన పట్టుదలను నిరూపించుకుంది. వివాహం ఆమె నిశ్చల భక్తికి,పట్టుదలకు మెచ్చిన జమదగ్ని మహర్షి,గురువులు మరియు దేవతల సమక్షంలో ఆమెను వివాహం చేసుకున్నారు. ఈరోజు రాత్రి జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ వీధి నాటకంలో భాగంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కు జమదగ్నిముని రాజుకు నాగవెల్లి కార్యక్రమాన్ని కార్తిక వీరార్జనులు భంగం చేస్తారు. కావున కొత్తపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ వీధి నాటకాని వీక్షించి గ్రామ గ్రామాల నుంచి వచ్చి విజయవంతం చేయాలని కోరుతున్నాం.

# కేసారం గ్రామపంచాయతీ సెక్రటరీగా మహమ్మద్ మసియోద్దిన్

**మోమిన్ పేట్. మార్చి 20 ప్రజా జ్యోతి** మోమిన్ పెట్ మండల్ పరిధిలోని కేసారం గ్రామం పంచాయతీ సెక్రటరీగా మహమ్మద్ మసియోద్దిన్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని ఎంపీడీవో రాజ మల్లయ్య తెలిపారు మోమిన్పేట్ మండల పరిధిలోని గ్రామపంచాయతీ సెక్రటరీగా ఇప్పటివరకు పని చేసిన రవికుమార్ ను కోటిపల్లి మండల్ బార్వాది గ్రామానికిబదిలీ పై వెళ్లడం జరిగిందని తెలిపారు ప్రజలకు అందుబాటులో ఉండి చేసిన సేవలు మరువలేని వారు కొనియారు రవికుమార్ స్థానంలో మహమ్మద్ మసియోద్దీన్ ను నియామకం చేశారు గ్రామాభివృద్ధికి సహకరించి అభివృద్ధి పథంలో నడపాలని కోరారు ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయాలని అన్నారు



# ఉపాధ్యాయుడిగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



**దౌలతాబాద్, మార్చ్ 20(ప్రజాజ్యోతి ):** పురోగతిలో ఉన్న సీసీ రోడ్లు, ప్రహరీ గోడల నిర్మాణాలు మార్చ్ 25వ తేదీలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దిపక్ తివారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ దౌలతాబాద్ మండలంలో పర్యటించి తహసిల్దార్ కార్యాలయంలోని మరమ్మత్తు , ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రహరీ గోడ నిర్మాణ పనులను, గ్రంథాలయ నిర్వహణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని సదుపాయాలు, ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడు తూ…ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఇప్పటికే మంజూరైన సీసీ రోడ్లు, ప్రహరీ గోడలు, ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలని, ఇప్పటికి గ్రౌండింగ్ కానీ పనులను మొదలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వంటకాలను పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రభు త్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన క్రమంలో ఓపి, ఇన్ పేషంట్ వార్డు, టీకాల , మందుల గదిని పరిశీలించి వైద్యం నిమిత్తం వచ్చిన పేషంట్లతో కలెక్టర్ మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 12 గంటలు ప్రజలకు సేవలు అందిస్తున్నారు అనే విషయం తెలుసుకొని 24 గంటల సేవల నిమిత్తం ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ డిఎంహెచ్ఓ కు తెలిపారు. జిల్లాలో ఆసుపత్రికి వచ్చే రోగుల సౌకర్యార్థం మంచినీటి సదుపాయానికి ఆర్.ఓ ప్లాట్లను ఏర్పాటును చేయాలని కలెక్టర్ డిఎంహెచ్ఓ కు సూచించారు. గ్రామాల్లో 100 శాతం వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

**ఉపాధ్యాయుడిగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ**

పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న క్రమంలో 10 తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుచున్నాయి. ఈ సందర్భంగా ఇంగ్లీష్ సబ్జెక్టు పై కలెక్టర్ స్వయంగా విద్యార్థులకు విద్య పట్ల మెళుకువలను సూచించారు. విద్యార్థులందరూ బాగా చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, సబ్జెక్టు పరంగా ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. కలెక్టర్ తో పాటు వివిధ కార్యక్రమాల్లో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఎంహెచ్ఓ స్వర్ణకుమారి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, డిఈ సుదర్శన్, హౌసింగ్ డిఈ చందర్, తహసిల్దార్ గాయత్రి, ఎంపీడీవో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



# శంకర కంటి ఆసుపత్రి వైద్య శిబిరానికి విశేష స్పందన



**యాలాల్ మార్చ్ 20 ప్రజా జ్యోతి** యాలాల్ మండలం, అక్కంపల్లి గ్రామంలో శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజల నుంచి, ముఖ్యంగా వృద్ధుల నుంచి విశేష స్పందన లభించింది. 30 మందికి కంటి ఆపరేషన్‌లు అవసరమని వైద్యులు నిర్ధారించారు. ఆపరేషన్‌కు ఎంపికైన రోగులను ప్రత్యేక వాహనాల ద్వారా హైదరాబాద్‌లోని శంకర కంటి ఆసుపత్రికి తరలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మిరాములు, ఉప సర్పంచ్ రవీందర్ రావు,మాజీ ఎంపీటీసీ మల్లప్ప,రాంచందర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు

## తాండల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బి ఎస్ ఆంజనేయులు



**కుల్కచర్ల మండలం మార్చ్ 20 (ప్రజా జ్యోతి)** కుల్కచర్ల మండలం బండమీది తాండ గ్రామపంచా యతీలో పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి. రామోహన్ రెడ్డి ఆదేశాలతో 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు మాట్లాడుతూ తండాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో బొల్సాని భీమ్ స్థానిక సర్పంచ్ దివ్య శంకర్ మాజీ ఎంపిటిసి ఆనందం కాంగ్రెస్ యువ నాయకులు గోపాల్ కాకి నరహరి పాల్గొన్నారు